ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
సోమవారం 23 ఏప్రిల్ 2018

ఎంసెట్ కోడ్ విడుదల చేసి మాట్లాడుతున్న మంత్రి గంటా

తొలి రోజు ఎంసెట్ ప్రశాంతం

మండుటెండలో..పరీక్షే! తొలిరోజు ఎంసెట్ ప్రశాంతం

- మొదటిరోజు 5,383 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పరీక్షకు హాజరు
- ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతించాం: మంత్రి గంటా

కాకినాడలో ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్షా కేంద్రం వద్ద క్యూలో విద్యార్థులు

జేఎన్టీయూకే, ఏప్రిల్ 22: రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన ఏపీ ఎంసెట్ ప్రవేశ పరీక్ష జిల్లాలోని మూడు ప్రాంతీయకేంద్రాలు పరిధిలోని 9 ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగింది. జేఎన్టీయూకే సెనేట్ హాల్లో ఉదయం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు రెండు సెషన్‌లకు సంబంధించిన కోడ్‌లను విడుదల చేశారు. ఉదయం పరీక్షకు 9 మధ్యాహ్నం పరీక్షకు 6 కేంద్రం వద్దాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ నాలుగు రోజులు. ఈనెల 24 వరకూ ఇంజనీరింగ్, 25న అగ్రికల్చర్ మెడికల్ పరీక్ష జరుగుతాయన్నారు. ఒక్కో సెషన్‌లో సుమారు 35 వేలమంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థి హాల్ టికెట్ వెనుక భాగంలో గూగుల్‌మేప్‌ను పొందుపరిచామని తద్వారా విద్యార్థి పరీక్షా కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చునన్నారు. పరీక్షలు ఉదయం 10నుంచి 1గంటవరకూ మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటలవరకూ జరుగుతాయని తెలిపారు. పరీక్షాభిర్యుహణకు జేఎన్టీయూకే ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామమోహన్‌రావు ఎంసెట్ చైర్మన్‌గానూ, కన్వీనర్‌గా ప్రొఫెసర్ సాయిబాబాకో కన్వీనర్‌గా ప్రొఫెసర్ శివనాగరాజు వ్యవహరిస్తున్నారన్నారు ప్రాథమిక కీ ని ఈనెల 25న వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాం ఎప్పుడైనా అభ్యంతరాలుంటే 27వరకూ స్వీకరిస్తామన్నారు. పరిణామాలను మే 1న విడుదల చేస్తామని తెలిపారు. పరీక్షకు ముందు విద్యార్థుల వేలి ముద్రను బయోమెట్రిక్ విధానంలో పోలీసు స్వీకరిస్తుందాబట్టి విద్యార్థులు గోరింటాకు,మెహందీ, ఇతరరంగులు వేసివేళ్లకు లేకుండా చూసుకోవాలి.

● జిల్లాలోని కాకినాడ , అమలాపురం, రాజమహేంద్రవరం ప్రాంతీయ కేంద్రాల పరిధిలోగల 9 పరీక్షా కేంద్రాల్లో 5,888 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 5,383 మంది హాజరయ్యారని 305 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని కన్వీనర్ ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబా తెలిపారు. కాకినాడ పరిధిలో గల జేఎన్టీయూకే, ఆదిత్య ప్రగతి, టీఎస్ ఎయాస్, కైట్ ఇంజనీరింగ్ కళాశాలల పరీక్షా కేంద్రాల్లో 2,813 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 2,433 మంది రాశారు 180 మంది పరీక్ష రాయలేదన్నారు. అదే విధంగా రాజమహేంద్రవరం పరిధిలోని గైట్, టీఎస్ ఎయాస్ పరీక్షాకేంద్రాల్లో 2,556 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 2453మంది మాత్రమే హాజరయ్యారని 103 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అమలాపురం పరిధిలోని వీబీసీ శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కేంద్రాల్లో 519 మంది విద్యార్థులను కేటాయించగా 483 మంది మాత్రమే పరీక్ష రాశారు 36మంది రాయలేదన్నారు. సోమవారం కూడా జిల్లాలోని 9 కేంద్రాల్లో ఇంజనీరింగ్ ప్రవేశపరీక్ష రెండుసెషన్‌లలో కొనసాగుతుందన్నారు. ముందే ఎండలకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షకు గంట ముందు వస్తే. ఆ ఎండ తీవ్రత, అలసట తప్పి ప్రశాంతంగా రాయవచ్చునని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీ వందల రవీంద్రబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు, రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రెక్టార్ పూర్ణానందం, రిజిస్ట్రార్ నుజ్జారావు, ప్రిన్సిపాల్ ప్రసాదరాజు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో ఎంసెట్ పరీక్షాకేంద్రం వద్ద తల్లిదండ్రులు